# విప్లవాత్మక ఉద్యమాలు

1. విప్లవం అంటే?

– ఒక మౌలికమైన మార్పు

2. విప్లవాలు లేకపోతే?

– సమాజాభివృద్ధి నిలిచిపోతుంది

3. వ్యవస్థ మార్పులను స్వీకరించడానికి సిద్ధంగా లేకపోతే విప్లవం ఎలా మారుతుంది?

– హింసాత్మకమవుతుంది

4. ఆంగ్లేయ విప్లవ ప్రభావం అమెరికన్ విప్లవం, ఫ్రెంచి విప్లవానికి దారిచూపితే, ఈ మూడు విప్లవాల భావాలతో స్ఫూర్తిపొందిన విప్లవం?

– రష్యా విప్లవం

5. మధ్యయుగ ప్రపంచంలో హేతువాదం ప్రబలడానికి కారణం?

– సాంస్కృతిక పునరుజ్జీవనం

6. యూరప్ చరిత్రలో 18వ శతాబ్దాన్ని ఏమని పిలుస్తారు?

– హేతువాద యుగం లేదా మనోవికాస యుగం

7. రక్తపాత రహిత విప్లవంగా పేరుగాంచింది?

– ఆంగ్లేయ విప్లవం

8. ఇంగ్లండులో భూస్వాములను అణచివేసి 1485లో ట్యూడర్ వంశపాలనను ఆరంభించినవాడు?

– ఏడవ హెన్రీ

9. గౌరవ బిరుదులను కూడా విక్రయించి అదనపు ఆదాయాన్ని సంపాదించిన ఇంగ్లండు రాజు?

– మొదటి జేమ్స్ (స్టూవర్ట్ వంశం)

www.sakshieducation.com

10. ఇంగ్లండ్ పార్లమెంట్ రూపొందించిన హక్కుల పత్రం(petition of rights) ను ఆమోదించిన రాజు?

– మొదటి ఛార్లెస్

11. ఇంగ్లండ్‌లో లాంగ్ పార్లమెంట్ ఎప్పటినుంచి ఎప్పటివరకు కొనసాగింది?

– 1640 నుంచి 1660 వరకు

12. మొదటి ఛార్లెస్‌ను ఉరితీసిన తర్వాత లార్డ్ ప్రొటెక్టర్ (రక్షకుడు) అనే బిరుదుతో సైనిక నియంతగా మారి ఇంగ్లండును పాలించినవాడు?

– క్రాంవెల్

13. ఇంగ్లండ్‌లో రక్తపాత రహిత విప్లవం (Glorious Revolution) లేదా మహా విప్లవం ఎప్పుడు జరిగింది?

– క్రీ.శ.1688

14. పార్లమెంట్ ద్వారా ఇంగ్లండ్ సింహాసనం అధిష్టించిన రెండవ జేమ్స్ అల్లుడైన విలియం ఎవరు?

– హాలెండ్ పాలకుడు

15. ఎవరి పాలనాకాలంలో ఇంగ్లండ్‌లో మహావిప్లవం (Glorious Revolution) ప్రజ్వరిల్లింది?

– రెండో జేమ్స్

16. మదర్ ఆఫ్ పార్లమెంట్ అని దేనిని పిలుస్తారు?

– ఇంగ్లండ్ పార్లమెంట్

17. పిల్‌గ్రిమ్ ఫాదర్స్ (Piligrim Fathers) అంటే?

– తొలిదశలో ఇంగ్లండ్ నుంచి అమెరికాకు వలస వెళ్లిన ప్యూరిటన్లు

18. బ్రిటీష్ వారు అమెరికాలో ఏర్పరచిన వలస రాజ్యాలెన్ని?

– 13

19. అమెరికా విప్లవం చెలరేగడానికి గల కారణం?

– బ్రిటీషువారి వలస ఆర్థిక విధానాలు

www.sakshieducation.com

20. అమెరికా ప్రజల నిరసనను గమనించి బ్రిటీష్ వలస ప్రభుత్వం ఏ పన్ను విధింపును రద్దుచేసింది?

– స్టాంపు పన్ను

21. అమెరికాపై తమకే పూర్తి అధికారం ఉన్నదని డిక్లరేటరి చట్టాన్ని బ్రిటన్ ఏ సంవత్సరంలో చేసింది?

– క్రీ.శ. 1776

22. అమెరికన్ తాత్త్వికవాదుల్లో ప్రథముడు?

– థామస్ జఫర్సన్

23. తన 'కామన్‌సెన్స్' అనే కరపత్రం ద్వారా ఓ ఖండాన్ని ఒక ద్వీపం పాలించాలనుకోవడం అన్యాయమైన విషయంగా అభివర్ణించినవాడు?

– థామస్ పెయన్

24. అమెరికాలో ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం మొట్టమొదటగా 13 వలసలను సమావేశ పర్చిన నేతలు ఏ వలస ప్రాంతం వారు?

– మెసాచుస్సెట్స్

25. అమెరికా వలసల సమావేశం (మసాచుస్సెట్స్ సమావేశం) ప్రధాన నినాదం?

– ప్రాతినిధ్యం లేనిదే పన్నులు కట్టేది లేదు.

26. అమెరికా వలసల వత్తిడిని గమనించిన బ్రిటన్ ప్రభుత్వం ఒక వస్తువు తప్ప అన్నింటిపై పన్నులు రద్దుచేసింది. ఆ వస్తువు ఏది?

– తేయాకు

27. బోస్టన్ తేనీరు విందుగా ప్రసిద్ధి చెందిన సంఘటన ఏ సంవత్సరంలో జరిగింది?

– 1773

28. మొదటి ఫిలడెల్ఫియా కాంగ్రెస్ ఎప్పుడు జరిగింది?

– 1774లో

29. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదా తయారుచేయడానికి తోడ్పడిన గ్రంథాలు?

– ''వర్జీనియా డిక్లరేషన్ ఆఫ్ ఇండిపెండెన్స్'' (జార్జి మెసన్ 1776), ''ట్రూ ట్రీటీస్ ఆఫ్ సివిల్ గవర్నమెంట్'' (జాన్‌లాక్)

30. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన తీర్మానంలో పాలు పంచుకున్న ప్రముఖులు?

– థామస్ జఫర్‌సన్, బెంజిమన్ ఫ్రాంక్లిన్, జాన్ ఆడమ్స్

31. న్యూయార్క్ ప్రాంతంలోని అమెరికన్ వలస సైన్యాలకు నాయకత్వం వహించినవాడు?

– జార్జి వాషింగ్టన్

32. ఏ బ్రిటీష్ సేనాధిపతి అమెరికన్ వలస సైన్యానికి లొంగిపోవడంతో అమెరికన్ యుద్ధం ముగిసింది?

– లార్డ్ కారన్ వాలీస్

33. అమెరికన్ – ఇంగ్లండ్ యుద్ధంలో అమెరికా వారికి సహాయం చేసిన విదేశీ సైన్యం?

– ఫ్రెంచి సైన్యం

34. అమెరికా ప్రజల హక్కుల చట్టాన్ని రూపొందించినవారు?

– థామస్ జపర్సన్

35. అమెరికా స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొన్న ఫ్రెంచి సైన్యానికి నాయకత్వం వహించిన వాడు?

– లెఫైట్

36. ప్రపంచ ప్రథమ ప్రజాస్వామ్య సమాఖ్య రాజ్యాంగంగా పేరుగాంచింది?

– అమెరికా రాజ్యాంగం

37. స్వతంత్ర అమెరికా ఏ సంవత్సరంలో ఏర్పడింది?

– 1789

38. అమెరికాలోని ఉత్తర, దక్షిణ రాష్ట్రాల వారికి మధ్య అంతర్యుద్ధం జరగడానికి కారణం?

– బానిసల వర్తకం

39. అమెరికాలోని బానిస వర్తకానికి వ్యతిరేకులు?

– ఉత్తర రాష్ట్రాల వారు

40. అమెరికా అంతర్యుద్ధంలో ఓడిపోయినవారు?

– దక్షిణ రాష్ట్రాల వారు

41. ఫ్రాన్స్ సమాజంలో ఉన్న మూడు వర్గాల్లో మూడో ఎస్టేట్‌లో ఎవరు ఉండేవారు?

– సాధారణ ప్రజలు

42. ఫ్రెంచి విప్లవానికి కారణమైనవారు?

– మూడో ఎస్టేట్‌లోని పై తరగతి వారు / మధ్య తరగతివారు

43. ఉదారవాదం (Liberalism) ను ప్రతిపాదించినవారు?

– జాన్‌లాక్, మాంటెస్క్యూ

44. అధికార విభజన సూత్రం (Theory of separation of powers) ను ప్రతిపాదించినవారు?

– మాంటెస్క్యూ

45. రూసో భావాలు ఏంటి?

– సర్వసత్తాధికారం, సమానత్వం, అధిక సంఖ్యాకుల ఆధిక్యత గుర్తించడం

46. పరిమితాధికారాలు ప్రభుత్వం లేదా మధ్యతరగతి బలంగా ఉండే రిపబ్లిక్ ఫ్రాన్స్‌కు తగిన ప్రభుత్వమని ప్రచారం చేసినవాడు?

– వోల్టేర్

47.175 సంవత్సరాల తర్వాత 1789లో ఎస్టేట్స్ జనరల్(పార్లమెంట్)ను సమావేశపర్చిన ఫ్రాన్స్ రాజు?

– 16వ లూయి

48. జాతీయ సభగా నామకరణం చేసుకున్న సమావేశం?(మూడో ఎస్టేట్‌కు చెందిన ప్రజలు ఫ్రాన్స్ 16వ లూయీ పార్లమెంట్ భవనానికి తాళాలు వేసినందుకు ఈ సమావేశం నిర్వహించారు)

– టెన్నిస్ కోర్ట్ (1789)



www.sakshieducation.com

49. ఫ్రెంచి ప్రజలు జులై 14ను జాతీయ దినంగా ఎందుకు పాటిస్తారు?

– ఆ రోజు మూడో ఎస్టేట్ సభ్యులు బాస్టిలి కోట (ప్రభుత్వ జైలు)ను బద్దలుకొట్టిన రోజు (1789)

50. ఫ్రెంచి విప్లవ కాలంలో అతివాదులుగా వ్యవహరించిన వారిని ఎలా పిలుస్తారు?

– జాకోబిన్‌లు

51. 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా ప్రకటించుకున్న యువ నాయకుడు?

– నెపోలియన్ బోనాపార్టి

52. ఫ్రెంచి విప్లవానికి నాంది పలికిన సంఘటన?

– టెన్నిస్ కోర్ట్ సమావేశం

53. ఫ్రాన్స్‌లో నూతన రిపబ్లిక్ రాజ్యాంగాన్ని రూపొందించి ప్రవేశపెట్టినవారు?

– జాకోబిన్‌లు

54. ఓటుహక్కుతో పాటు విప్లవ హక్కును కూడా ప్రజలకిచ్చిన రాజ్యాంగం?

– ఫ్రెంచి రాజ్యాంగం

55. ఫ్రాన్స్‌లో రాజరికాన్ని అంతమొందించి 1793లో రిపబ్లికన్ ఫ్రాన్స్ అధికారాన్ని కైవసం చేసుకున్న వారిని ఏమని పిలుస్తారు?

– జాకోబిన్‌లు

56. ప్రపంచంలో జాతీయవాదానికి నాంది పలికింది?

– ఫ్రెంచి జాతీయవాదం.

www.sakshieducation.com